RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 345 - పేజీలు : 8- వెల : రూ : 3- ఆదివారం 5 , మే 2024

## హై లైట్స్

## అబ్బ.. సాయిరాం..



ఎంత చల్లటి వార్త.. వచ్చే వారంలో తెలంగాణలో వర్షాలు

అమరావతి – వాసవ తెలంగాణ : 10 రోజుల నుంచి ఎండలు మండిపోతున్నాయి. జనాలు వడగాలలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న వేడిగాలులు వచ్చే వారం నుండి తగ్గుతాయని భారత వాతావరణ విభాగం తెలిపింది. మే 6 వరకు రాష్ట్రంలో హీట్‌వేవ్ అలర్ట్ కొనసాగుతుండగా, ఆ తర్వాత గణనీయమైన మార్పులు వచ్చే అవకాశం ఉందని వెదర్ డిపార్ట్‌మెంట్ అంచనా వేసింది. మే 7 నుండి, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మే 7వ తేదీ నుంచి వర్షాలు కురుస్తాయని అంచనా వేయడంతో హైదరాబాద్‌లో వాతావరణ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఈ వార్త.. 40 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు రిలీఫ్ ఇస్తుందనే చెప్పాలి. వర్షాలు ప్రారంభమైన తర్వాత హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే తక్కువగా పడిపోతాయని %×వీణ% అంచనా వేసింది.అప్పటి వరకు, హైదరాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రతలు 41 నుండి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. అయితే నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, హనుమకొండ, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, జగిత్యాల, కుమురం భీమ్, ఆసిఫాబాద్ వంటి కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశం ఉంది. శుక్రవారం, నగరంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్రంలో ఎండ 44 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది. కుత్బుల్లాపూర్‌లో 44.1 డిగ్రీల సెల్సియస్, నాచారం, ముషీరాబాద్‌లో 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.తెలంగాణ జిల్లాల్లోనూ వేడి తీవ్రత పెరిగింది. మంచిర్యాలలోని హాజీపూర్ వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 46.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయింది. కరీంనగర్‌లోని వీణవంక , నల్గొండలోని ఇబ్రహీంపేట, సూర్యాపేటలోని మామిళ్లగూడెంలో కూడా 46.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి

## దళితుడని కలెక్టరే సర్టిఫికెట్ ఇచ్చారు..



హైదరాబాద్ – వాసవ తెలంగాణ : సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రోహిత్ వేముల తల్లి రాధిక..జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన రోహిత్ వేముల ఆత్మహత్య కేసు విషయం మళ్లీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. రోహిత్ వేముల ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని, అతను దళితుడే కాదని పోలీసులు రిపోర్ట్ ఇవ్వడంతో హెచ్ సి యు లో మళ్లీ ఆందోళనలు మొదలయ్యాయ్. దాంతో, రోహిత్ వేముల ఆత్మహత్యపై మరోసారి దుమారం రేగింది.

## అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



# 'కేసీఆర్ కంటే ధార్మికుడు మరొకరున్నారా?'..



హైదరాబాద్ – వాసవ తెలంగాణ :కాంగ్రెస్,? బీజేపీపై మాజీమంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు.. 8 సీట్లలో బీజేపీ గెలిచేలా కాంగ్రెస్, 8 సీట్లలో కాంగ్రెస్ గెలిచేలా బీజేపీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపించారు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు. హైదరాబాద్‌లో జరిగిన మీట్ ద ప్రెస్‌లో పాల్గొన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని సమైక్యవాదులు అంటున్నారన్నారు. రేవంత్ రెడ్డికి ఆంధ్రా మూలాలున్నాయని.. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడుకోడానికి బీఆర్ఎస్ గెలవాలని ప్రజలు కోరుకుంటున్నాట్లు తెలిపారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుందని.. రివర్స్ గేర్లో పోతున్న కాంగ్రెస్ నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రం దివాలా తీసిందని ముఖ్యమంత్రి చెబితే పెట్టుబులు వస్తాయా? అని ప్రశ్నించారు. రేవంత్ మాటల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందని.. పరిశ్రమలు నడుపుతున్న వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీఎం రేవంత్ బీజేపీలో చేరతారని అర్వింద్, మహేశ్వర్ రెడ్డి అంటున్నారు. దీన్ని ఆయన ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వచ్చే అవకాశం ఉందని.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం బీఆర్ఎస్?తోనే సాధ్యమన్నారు. 6 గ్యారంటీలను అమలు చేశాకే కాంగ్రెస్ ఎంపీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని విమర్శించారు. కాంగ్రెస్ బాండు పేపర్ బౌన్స్ అయ్యాయని.. ప్రజలు దీనికి శిక్ష వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ఆయన సీనియారిటీని గౌరవించకుండా సీఎం రేవంత్ దుర్భాషలాడుతున్నారన్నారు. పరిపాలన వికేంద్రీకణ కోసం ఏర్పాటు చేసిన జిల్లాలను సీఎం రేవంత్ రద్దు చేస్తాననడం అభివృద్ధిలో ముందుకు పోవడమా, వెనక్కి పోవడమా? అని అడిగారు. ప్రజాపాలనలో 3 లక్షల యాభైవేల దరఖాస్తులు వచ్చాయని.. అందులో ఎన్ని పరిష్కరించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడమే పనిగా పెట్టుకుని బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలను వేధిస్తున్నారని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకమని మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ వాటినే ప్రోత్సహిస్తోందని విమర్శించారు.బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదని.. దేశవ్యాప్తంగా 157 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఇస్తే ఈ రాష్ట్రానికి ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు, నవోదయ స్కూళ్లు కూడా మంజూరు చేయలేదన్నారు. కేసీఆర్ తెలంగాణను దక్షిణ భారత ధాన్యాగారంగా మార్చితే వడ్లు కొనకుండా వివక్ష చూపారని తెలిపారు. తెలంగాణకు ఏమీ ఇవ్వని బీజేపీ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతుంది? అని నిలదీశారు. రైతుబంధు, రైతుబీమా, రైతులకు ఉచిత కరెంటు, మెడికల్ కాలేజీలు, కొత్త జిల్లాలు, కేసీఆర్ కింట్, మంచినీళ్లు, తాగు నీళ్లు ఇవన్నీ కేసీఆర్ ఇచ్చారని గుర్తు చేశారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి ప్రజలను బీజేపీ ఇబ్బంది పెట్టిందన్నారు. భక్తి, ధార్మికం గురించి మాట్లాడుతున్నారు.. కేసీఆర్ కంటే ధార్మికుడు మరొకరున్నారా? అని ప్రజలను అడిగారు. యాదాద్రిని అద్భుతంగా కట్టింది కేసీఆర్.. ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు కొరత రాకుండా చూశారన్నారు. కేసీఆర్ బస్సుయాత్రకు ప్రజల్లో ఆదరణ లభిస్తోంది. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు హరీష్ రావు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు..



### - చంద్రబాబుకు సీఎం జగన్

అమరావతి – వాసవ తెలంగాణ : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని హిందూపురం ఎన్నికల ప్రచార సభలో మండిపడ్డారు సీఎం జగన్. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ అనంతపురం జిల్లా హిందూపురంలో పర్యటించారు. జగన్ భూములిచ్చేవాడే గానీ.. లాక్కునేవాడు కాదన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే ఐవిఆర్ఎస్ ద్వారా ఫోన్లు చేసి తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ యాక్ట్ గురించి చంద్రబాబు నాయుడుకు తెలుసా అని ప్రశ్నించారు. భూములపై ప్రజలకు సర్వహక్కులు కల్పించేదే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని వివరించారు. ఇది పెద్ద సంస్కరణ కాబోతోందని సీఎం స్పష్టం చేశారు. ఎలాంటి వివాదంలేదని భూములపై ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వడమే ఈ చట్టం ఉద్దేశం అన్నారు. వందేళ్ల తర్వాత మళ్లీ భూసర్వే చేయించి.. సరిహద్దు రాళ్లు పెట్టిస్తున్నానన్నారు సీఎం జగన్. ఇప్పటికే17 వేల గ్రామాలకు గాను 6 వేల గ్రామాల్లో సర్వే పూర్తైందని తెలిపారు. కార్డు 2 విధానంలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని.. ఇప్పటి వరకు 9 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. భూ హక్కుదారులకు పత్రాలు అందజేశామని కూడా తెలిపారు.

# 'చంద్రబాబు సూపర్6 అంతా మోసం'

### సీఎం జగన్ కౌంటర్..



అమరావతి – వాసవ తెలంగాణ : ఈ ఎన్నికలు ప్రజల భవిష్యత్‌ను నిర్ణయిస్తాయన్నారు సీఎం జగన్. ఒకసారి అవకాశమిస్తే విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామన్న సీఎం.. లంచాలు, వివక్ష లేకుండా పథకాలు ఇంటి వద్దకే అందజేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూర్ సెంటర్‌లో సీఎం జగన్ రోడ్ షో నిర్వహించారు. ఈ మీటింగ్?కు భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు సీఎం జగన్. 2014లో చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. సూపర్ సిక్స్‌ల పేరుతో మరోసారి మోసం చేసేందుకు సిద్ధమైన చంద్రబాబును ప్రజలు మళ్లీ నమ్ముతారా అని ప్రశ్నించారు. తన హయాంలో వృద్ధాప్య పెన్షన్, వసతి దీవెన, అమ్మ ఒడి, సున్నా వడ్డీ, ఆసరా, చేయూత, ఆరోగ్య శ్రీ, పేదలకు 31 లక్షల ఇళ్లపట్టాలు ఇలా అనేక సంక్షేమ పథకాల గురించి సీఎం జగన్ వివరించారు. వీటన్నింటితో పాటు గతంలో ఎన్నడూ లేని విధంగా మీ గ్రామంలోనే గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. నాడు–నేడులో భాగంగా కొత్త వైభవాన్ని తీసుకొచ్చిన పాఠశాలల నిర్మాణం గురించి ప్రస్తావించారు. అక్కచెల్లెమ్మల చేతుల్లో దిశా యాప్ ను తీసుకొచ్చిన ప్రభుత్వం తమదే అని సీఎం జగన్ చెప్పారు. ఇప్పటి వరకు తాను చెప్పిన పథకాలు గతంలో ఎవరి హయాంలోనైనా జరిగాయా అని ప్రశ్నించారు. ఇవన్నీ కొనసాగాలంటే తిరిగి మీ బిడ్డ వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, తన పాలనలో ఏ రకమైన లబ్ధి చూకూరింటే తిరిగి మరోసారి ఆశీర్వదించమని కోరారు.

# అవినీతిపరులపై చట్టపరమైన చర్యలు

### మోదీ



సిసాయి – వాసవ తెలంగాణ : అవినీతిపరుల్ని ఎన్డీఏ సర్కారు బట్టబయలు చేసిందని, రాబోయే అయిదేళ్లలో అవినీతిపరులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. జార?ండ్‌లోని గుమ్లాలోని సిసాయిలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్,ఇండియా బ్లాక్ పార్టీలు అవినీతిపరులకు మద్దతుగా ర్యాలీలు తీస్తున్నట్లు ఆరోపించారు. జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సీఎం జైల్లో ఉన్నాడని, అవినీతిని అంతం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే అయిదేళ్లలో అలాంటి వారిపై లీగల్ చర్యలు తీసుకుంటామని మోదీ అన్నారుఇండియా కూటమి నేతలు పీకల్లోతు అవినీతిలో మునిగిపోయారని, అవినీతిపరులకు మద్దుతగా వాళ్లు ఢిల్లీ, రాంచీల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నారని, వాళ్ల నిజ స్వభావాన్ని వాళ్లే బయటపెట్టుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. గిరిజన జిల్లాలు వెనుకబడి పోవటానికి కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో ఆహార ధాన్యాలను కేవలం గోడౌన్లకే పరిమితం చేసినట్లు ఆరోపించారు. దీని వల్ల గిరిజన పిల్లలు ఆకలి బాధతో చనిపోయినట్లు చెప్పారు. పేదలకు ఉచిత రేషన్ ఇచ్చే స్కీమ్‌ను ఎవరూ అడ్డుకోలేరని ప్రధాని మోదీ అన్నారు.పేదల ప్రజలకు ఇంటర్నెట్ అందే సౌకర్యాన్ని ఎన్డీఏ సర్కారు కల్పించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటర్నెట్ కేవలం ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండేదన్నారు. ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ మావోయిస్టు సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

## ఈటల రాజేందర్ గెలుపుకై గోనే శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రచారం





చిలుకా నగర్, మే 4 ( వాసవ తెలంగాణ ): లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కి మద్దతుగా చిలుకానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా చిలుకానగర్ డివిజన్ పరిధిలో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందిని వాకర్స్ నుంచి మంచి స్పందన లభించిందని ఖచ్చితంగా బిజెపి కమలం పువ్వు గుర్తు కే ఓటు వేస్తామని ఢిల్లీలో నరేంద్రడు ఉండాలి... మల్కాజిగిరిలో రాజేంద్రుడు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని గోనె శ్రీకాంత్ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల్లో సాధించిన విజయాలను చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను ఓటర్లకు తెలుపుతూ.. మచ్చలేని నాయకుడు మంచికి మరోపేరు త్యాగానికి చిహ్నం నిజాయితీకి ప్రతిరూపం పేద ప్రజలకు అండ తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి ఉద్యమ నాయకుడు ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో పార్లమెంట్ కు పంపిస్తామని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, తమ్మల రమేష్, తెలంగాణ సంపత్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మా, పోలోజు శ్రీనివాస్ చారి, సుదర్శన్ రెడ్డి, పోనబోయిన సుధాకర్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, కాసుల రామకృష్ణ గౌడ్, పెరుమాళ్ శివ కుమార్, సబ్బని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని మహిళా శక్తి సమ్మేళనం





హైదరాబాద్, మే 4( వాసవ తెలంగాణ ):పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం డ్రీమ్ ల్యాండ్ గార్డెన్, కంటోన్మెంట్ లో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని ఉన్న మహిళా మోర్చా నాయకురాళ్లతో భారీ ఎత్తున సమావేశం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ విచ్చేసి పార్లమెంట్ లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల మహిళని అభినందించారు. గత నెల రోజుల నుండి మహిళా శక్తి పూర్తిస్థాయి సమయం కేటాయించి ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ బిజెపి పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ విచ్చేసిన మహిళా శక్తికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరొకసారి ప్రధానమంత్రిగా మల్కాజ్గిరి పార్లమెంటు లో ఈటెల రాజేందర్ ని ఎంపీగా గెలిపించడానికి పార్లమెంటులోని పనిచేస్తున్నటువంటి మహిళా శక్తికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చే 13 తారీకు ఎలక్షన్స్ వరకు ఇదేవిధంగా పనిచేస్తూ ఈటల రాజేంద్ర ని గెలిపించాలని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ముఖ్య అతిథులు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, కార్పొరేటర్లు దీపిక, కక్కిరేణి చేతన, రాజ్యలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి: ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్, మే 4( వాసవ తెలంగాణ ): మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం మీర్పేట్ హెచ్ బి కాలనీ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం హెచ్ బి కాలనీ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.కార్యక్రమంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షులు అంజయ్య ,డివిజన్ ఇంచార్జి కంది శ్రవణ్ రెడ్డి ,జలగం వెంకటేష్ ,శ్రీనివాస్ ముదిరాజ్ ,గిరి ,ఉదయ్ ,మల్లికార్జున్ ,అనిల్ ,సుబ్రహ్మణ్యం ,ప్రభ ,సునీత ,నిర్మల ,వెంకటేష్ ,జెమిని ,శ్రీకాంత్ ,నవీన్ ,సమ్మయ్య ,అఖిల్ ,సుదర్శన్ ,సురేష్ ,మహేష్ గౌడ్ ,యాకుబ్ ,జానీ ,టిల్లు ,శివ పాల్గొన్నారు

## ఈటెల రాజేందర్ గెలుపుకై ఈటెల జమున, కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ల ప్రచారం




హబ్సిగూడ, మే 4( వాసవ తెలంగాణ ):హబ్సిగూడ డివిజన్ పాలిటెక్నిక్ కాలేజ్ పక్కన గల గంగా యమునా సరస్వతి అపార్ట్మెంట్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ లు అపార్ట్మెంట్ వాసులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవకుడు ప్రజలకు చేరువగా ఉండే బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించాలని అభ్యర్థించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రజల ఆదరణ పొంది కరోనా సమయంలో ప్రజల వెన్నంటే ఉన్న ఈటెల రాజేందర్ ని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈటెల రాజేందర్ గెలుపు మల్కాజ్గిరి అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అపార్ట్మెంట్ యజమానులు తో మే 13న జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి ఈటల రాజేందర్ ని గెలిపించాలని కోరారు.

## నేడు ఉప్పల్ లో నిర్వహించే కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

\- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి





ఉప్పల్, మే 4 (వాసవ తెలంగాణ ):మల్కాజిగిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లోని భద్రయ్య గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించే కేటీఆర్ రోడ్ షో సభను విజయవంతం చేయడం కోసం, బూత్ ఇన్చార్జిల, ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఉప్పల్ ఎన్నికల ఇంచార్జ్ జంగిర్ పాషా లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మనం గెలిపించుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి కూర్చున్నాడు మల్కాజిగిరి పట్టించుకున్న పాపాన పోలేదు ప్రజలారా ఆలోచించండి , ఆరు గ్యారంటీలు అని ప్రజలను మభ్యపెట్టి అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మల్కాజిగిరి లో ఓటు హక్కు కూడా లేదని స్పష్టం చేశారు. మల్కాజిగిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి మల్కాజ్గిరి ని అభివృద్ధి చేసి చూపిస్తా మీ అందరికీ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్లో ఆదివారం జరిగే రోడ్ షోలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. మల్కాజ్గిరి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు,ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మే 4 ( వాసవ తెలంగాణ ):శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత నవ కళాశాభిషేకం, విశ్వక్సేన పూజ, పుణ్యావచనం, రక్షాబంధనం, అఖండ జ్యోతి స్థాపన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ, ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా సుదర్శన నరసింహయాగం ప్రారంభమైంది. నాలుగు రోజులు శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం, కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

## రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎండి. ముస్తాక్ ఆధ్వర్యంలో రామంతపూర్ లో ప్రచారం






రామంతపూర్, మే 4 (వాసవ తెలంగాణ ): ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల రామంతపూర్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్ ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ లో అంబేద్కర్ సేవా సంఘం, శ్రీనగర్ కాలనీ బార్డర్ చిన్న జెండా కాలనీలలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకై ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి ముస్తాక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానికుడే కాకుండా గత 25 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉంటూ ప్రజల మధ్య ఉంటున్న నాయకుడు గెలిస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు మల్కాజ్గిరి అభివృద్ధికి మలుపు అని ముస్తాక్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి ప్రజలు మరోసారి ఆలోచించాలని స్థానికునికి పట్టం కట్టి మల్కాజ్గిరి అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. వెంకటేష్, మధు గౌడ్, కిషన్, ప్రేమ్ రాజు యాదవ్, ధన్ రాజ్ యాదవ్, అరుణ్ యాదవ్, సిద్దిక్, డిష్ రాజేష్, రవి, బబ్లు, రఘువీర్ రెడ్డి , రియాజ్, చింటూ, మహేష్, సాయి హనీఫ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉప్పల్ లో జరిగే కేటీఆర్ రోడ్ షో ను జయప్రదం చేయండి: ఎండి ముస్తాక్



రామంతపూర్, మే 4 (వాసవ తెలంగాణ ): ఉప్పల్ లో ఆదివారం జరగబోయే కేటీఆర్ షోను ఉప్పల్ నియోజకవర్గ ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని రామంతపూర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తాక్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ఇచ్చిన ఆరు హామీల్లో ఏ ఒక్కటి అమలు కావడం లేదని ప్రజలు దాన్ని గమనిస్తున్నారని ఆయన వెల్లడించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. స్థానికుడైన మల్కాజ్ గిరి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకొని మల్కాజిగిరి సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన సూచించారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయుకులు.



గూడూరు, వాసవ తెలంగాణ : దేశం,రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం జరగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని గూడూరు పట్టణంలో బిజెపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నల్ల జాలమ్మ వీధి, గమల్ల పాలెం, కటక రాజు వీధి, త్యాగరాజు వీధి, కుమ్మర వీధి, రాజా వీధి, పాత బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్, ముత్యాల పేట, రైతు బజార్ సెంటర్ ప్రాంతాలలోని దుకాణా దారులు,వినియోగదారులను కలిసి తిరుపతి జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాద్ రావుకి కమలం గుర్తుపై, గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ గుర్తు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా అభ్యర్థించారు.ఈ ఎన్నికల ప్రచారంలో , జిల్లా కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, బిజెపి యువనేత కే దయాకర్, ఓ బి సి మోర్చా కటికాల సురేష్, డాక్టర్ మహేష్, టౌన్ కార్యదర్శి వై చిట్టి, విస్తారక్ వెంకట సుధాకర్ రాజు, శివ, పి చంద్ర, పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి భారీగా చేరిన ఓడరేవు గ్రామస్తులు



బాపట్ల జిల్లా, చీరాల వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఓడరేవు గ్రామపంచాయతీ వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు పిక్కి నారాయణ నర్రా బ్రహ్మయ్య మారుబోయిన ప్రేమ్చంద్ రెడ్డి వడ్లమూడి సుబ్బారావు మారుబోయిన ఏడుకొండల రెడ్డి పిక్కి రాంబాబు ఆధ్వర్యంలో 600 కుటుంబాలు 50 ఆటోల్లో ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ని, యువ నాయకులు మహేంద్ర నాథ్ గౌరీ అమర్నాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతును తెలియజేశారు. అనంతరం పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి సాధనంగా ఆహ్వానించిన కొండయ్య రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు మేమంతా కలిసి మాలకొండయ్య గెలిపించుకొని ఎమ్మెల్యేగా చీరాల అభివృద్ధి నడిపించే ఏకైక నాయకుడు మా మద్దులూరి మాలకొండయ్య .... అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నీ గెలిపించుకుని రాష్ట్రానికి రాజధాని కట్టించుకుంటాం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో చంద్రబాబు నాయుడుతోని సాధ్యమవుతుంది కనుక మేమందరం సైకిల్ కి ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడు సీఎంగా, మాల కొండయ్య ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాము పని టిడిపిలో చేరిన వారు అన్నారు

# ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలో వైసీపీ అభ్యర్థి విరుపాక్షి ఘన స్వాగతం పలికిన కుంకనూరు వైసీపీ నాయకులు.





ఆలూరు మే 04 వాసవ తెలంగాణ న్యూస్:– ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం పరిధిలోని కుంకునూరు గ్రామం లో ఎన్నికల ప్రచార బహిరంగ సభ పాల్గొన్న ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినేని వీరుపాక్షి , ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్ జె సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి. వీరికి కుంకులూరు ప్రజలు మేళ తాళాలతో పూలు శాలువతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం తెర్నేకల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చెప్పే మాటలు నమ్మవద్దు, సంక్షేమ పథకాలు రావాలి అంటే జగనన్న సీఎం కావాలి, మన పిల్లలకు అమ్మవడి కావాలి అంటే జగనన్న రావాలి, అదేవిధంగా మన రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రైతు సంతోషంగా ఉండాలంటే వర్షాలు బాగా కురవాలి పంటలు బాగా పండాలి ఇవన్నీ జరగాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలి కావునమే 13న జరిగే ఎన్నికలలో అసెంబ్లీ అభ్యర్థి విరుపాక్చి, పార్లమెంట్ అభ్యర్థి బివై రామయ్య లకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో శ్రీమతి శశికళ, పార్టీ మండల కన్వీనర్ శీను,జడ్పిటిసి కిట్టు, ఎంపీటీసీ లింగప్ప,దివాకర్, రాజారెడ్డి,తెర్నకల్ సర్పంచ్ అరుణ కుమార్, మల్లికార్జున రెడ్డి, రుద్రారెడ్డి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఎం కొట్టాలా, మొలగవల్లి లలో తండ్రి గెలుపు కోసం ముమ్మర ప్రచారం చేసిన యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్.





ఆలూరు మే 04 వాసవ తెలంగాణ న్యూస్:– ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి, ఎం కొట్టాల గ్రామపంచాయతీలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ విజయం కోసం ఆయన తనయుడు గిరి మల్లేష్ గౌడ్ విస్తృతంగా ప్రచారం చేశారు. ఎం కొట్టాల లో గిరి మల్లేష్ గౌడ్ కు కొట్టాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు సర్పంచ్ రాజశేఖర్, మరియు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటి ప్రచారం చేస్తూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలను గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం సాగించారు. అనంతరం ఆయన మొలగవల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మొలగవల్లి టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు మహిళలు విశేషంగా పాల్గొని వీరభద్ర గౌడ్ విజయం కోసం ప్రజలను రెండు సైకిల్ గుర్తుకే మీ ఓట్లను వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటారి కొండ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, ప్రహల్లాద, శ్రీనివాసులు, ఉగాది రాము, ఎర్రి స్వామి, పల్లి ఆనందు, కిరణ్, క్రాంతి కుమార్, శాంతరాజు, జయమ్మ, ఆనందు, బొజ్జలప్ప, జయచంద్ర, తిరుమల రామన్న, యేసు రాజు, జయరాజు, ఈశ్వరప్ప, వంద్రప్ప, నారాయణ మరియు మహిళలు పార్టీ కార్యకర్తలు అభిమానులు అత్యధికంగా పాల్గొన్నారు

# ఏ ఎస్ పేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు స్కూటర్లు ఢీకొన్న సంఘటన ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



ఏఎస్పేట (వాసవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ ) మండల కేంద్రమైన ఏఎస్పేట ఆనుకుని ఉన్న బీరా పేరు వాగు సమీపంలో శనివారం రెండు స్కూటర్లు అతివేగంతో వచ్చి ఒకదానికి ఒకటి ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి మృతి చెందిన వ్యక్తి పెరమన గ్రామానికి చెందిన తుమ్మల శివయ్య అని మరో వ్యక్తి ఏ ఎస్ పేటకు చెందిన మహేష్ కు కాలు విరిగినట్లు తలకు చేతులకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తుంది తీవ్ర గాయాలైన మహేష్ ను 108 అంబులెన్స్ లో మెరుగైన చికిత్స కోసం వంద పడకల ఆసుపత్రికి తరలించారు మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం 100 పడకల ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలియజేశారు ఇంకా పూర్తి సమాచారం అధికారులు పోలీసులు తెలియపరచాల్సి ఉంది

# ఆత్మకూరులో విక్రమ్ రెడ్డి బలంగా గెలవబోతున్నారు

## బలమైన కార్యకర్తలు అండగా వైసిపి పార్టీకి ఉన్నారు రాజకీయ విశ్లేషకుల మనసులోని భావాలు



చేజర్ల మే 04 (వాసవ తెలంగాణ ప్రతినిధి) బలమైన ఓటు వైసీపీ పార్టీ వైపే ఉందా అంటే అవుననే సంకేతాలు చాలా గట్టిగానే వినపడుతు న్నాయి.జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ప్రజల భావిస్తున్నారా అంటే అవుననే సంకేతాలు గట్టిగానే ఉన్నాయి.చేజర్ల మండలంలో గతంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినవారు వారి లబ్దికోసం ఈ ఐదు సంవత్సరాలు కాలక్షేపం చేసి వారి పబ్బం గడుపుకొని తిరిగి వైసిపి నుండి టిడిపిలోకి వెళ్లడం ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు.ఇదే ఇక్కడ రాజకీయ పరిణితి చెందిన విశ్లేషకులు అనే మాట.వచ్చిన వారే వెళ్లారు తప్ప ప్రజలు ఎక్కడ కూడా తెలుగుదేశం పార్టీలో వెళ్లిన దాఖలాలు చాలా తక్కువగానే ఉన్నట్లు వినపడుతున్నాయి. అయితే ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై అభిమానం ఒక్కసారిగా సార్వత్రిక ఎన్నికలలో బలంగా పని చేస్తాయని ఓటు మొత్తం జగన్మోహన్ రెడ్డి ఖాతాలోకి వెళ్ళనున్నట్లు విశ్వసనీయ సమాచారం.అలాగే ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి చాలా చాకచక్యంతో గతంలో ఆశపడి వైసిపిలోకి వచ్చిన వారు ముందుగానే వెళతారు అనే సంకేతాలు తెలుసుకున్న నేపథ్యంలో పొలిటికల్ గా చాలా జాగ్రత్తలు తీసుకున్న విషయం అచ్చోచ్చినట్టు కనపడుతుంది. అంటూ విశ్లేషకులు మనసులో మాట.రాజకీయ నాయకుడికి ఉన్న లక్షణం కూడా అదే విధంగా ఉండాలి అంటూ మేకపాటి విక్రమ్ రెడ్డిని పలువురు ప్రశంసిస్తున్నారు. అయితే ఇటీవల తెలుగుదేశం పార్టీలో భారీ ఎత్తున ప్రజలు వలసలు పోతున్నారని ఏవో రెండు ఫోటోలు పెట్టి ఆ పరిధిలో ఉన్న ఓటర్లు మొత్తం తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నారంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందంటున్నారు. రాజకీయ విశ్లేషకులు తిరిగి 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గం మేకపాటి విక్రమ్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిచే దిశగా అడుగులు వేస్తున్నారని చెప్పకనే చెప్పుకుంటూ గుసగుసలాడుతున్నారు. ప్రజాదరణ లేని నాయకులు వచ్చి వెళుతుంటారు తప్ప వారి వల్ల ఎటువంటి ఓటు బ్యాంకు ఏ పార్టీకి కూడా రాదనేది విశ్వసనీయ సమాచారం.వారు వారి వ్యక్తిగత స్వలాభం కోసం మాత్రమే అటు ఇటుగా మారుతుంటారని వారి వల్ల ఓట్లు మొత్తం గంప గుర్తుగా ఒకే పార్టీకి పడతాయని ఆలోచన మానుకుంటే బాగుంటుందని విశ్లేషకుల బావం.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలి: మేకపాటి విక్రమ్ రెడ్డి







చందలూరుపాడు, అబ్బిపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం మేకపాటి విక్రమ్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన స్థానిక నాయకులు ప్రజలు

ఏ ఎస్ పేట( వాసవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ ) ఏఎస్ పేట మండలంలోని చందలూరుపాడు చిన్నఅభిపురం పెద్దఅద్దిపురం గ్రామాలలో శనివారం ఆత్మకూరు వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే అవ్వ తాతలకు ఇంటి దగ్గరికి వచ్చి వాలంటరీలు పెన్షన్ ఇవ్వాలన్నా మన గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలన్న మళ్ళీ మన జగనన్న సీఎం కావాలని ఆయన ప్రజలకు వివరించారు అలాగే జరిగిన గత ఐదు సంవత్సరాలలో మన ప్రభుత్వం మన జగనన్న మన గ్రామాలకు ఎంతెంత అభివృద్ధి చేసాడు మన గ్రామాల అభివృద్ధికి ఎంతెంత నిధులు మంజూరు చేశాడో అంకెలతో సహా ప్రజలకు తెలియపరిచారు మల్ల నేను ఎమ్మెల్యేగా మన జగనన్న ముఖ్యమంత్రి అయితే రాబోయే ఐదు సంవత్సరాలు మన గ్రామాలకు అవసరమైన అన్ని పనులు చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు కావున ప్రజలందరూ మే 13వ తేదీ జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీగా విజయ్ సాయి రెడ్డిని ఎమ్మెల్యేగా నన్ను (మేకపాటి విక్రమ్ రెడ్డి) గెలిపించాలని ప్రజలను కోరారు ఈ సందర్భంగా ప్రజలు కూడా జై జగనన్న జై విక్రమ్ అన్నా జోహార్ గౌతమ్ రెడ్డి అన్నా అంటూ నినాదాలు చేశారు జగనన్న సంక్షేమానికి తోడు మా బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తామని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట మండల జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఏఎస్పేట ఎంపీపీ పద్మజా రెడ్డి జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష పెద్దఅభిపురం గ్రామ వైసీపీ నాయకుడు సురా శ్రీనివాసులు రెడ్డి పందిపాడు సర్పంచ్ అల్లంపాటి కొండారెడ్డి మండల నాయకులు కాటూరు జనార్దన్ రెడ్డి గూడ భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి హజరతమ్మ వెంకటేశ్వర్లు రెడ్డి కల్లూరు ప్రభాకర్ రెడ్డి జకీర్ ఇలియాజ్ షేక్ షేరాజ్ అలీ షేక్ సంధాని షేక్ రియాజ్ అహ్మద్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరి పార్లమెంట్, మేడ్చల్ నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ




## బోడుప్పల్ లో భారీ బైక్ ర్యాలీ..

బోడుప్పల్/ పీర్జాది గూడ –వాసవ తెలంగాణ :పీర్జాదిగుడలో గులాబీ జన ప్రభంజనం..దీవించడానికి చీమల దండులా బారులు దీరిన ప్రజలుజన సంద్రమైన హైదరాబాద్ బోడుప్పల్...ఈరోజు సాయంత్రం మల్కాజిగిరి పార్లమెంట్ , మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని పీర్జాదిగుడ ,బోడుప్పల్ కార్పొరేషన్ లలో జరిగిన బైక్ ర్యాలీలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి గారితో కలిసి, పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గారు..ఈ బైక్ ర్యాలీ..మేడిపల్లి నుంచి ప్రారంభమై, చెంగిచెర్ల రోడ్ మీదుగా..బోడుప్పల్, పీర్జాదిగుడ మీదుగా బోడుప్పల్, అంబేద్కర్ చౌరస్తా, చిలకా నగర్ రోడ్ వరకు సాగింది.మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గారు ఎమ్మెల్యే అయితే అభివృద్ధి కి మలుపు భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈసారి మల్కాజిగిరి పార్లమెంట్ విజయం పక్కా మనదేదారి పొడవునా జై కేసీఆర్.. జై తెలంగాణ.. కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి. జై మల్లన్న.. జై లక్ష్మన్న ..నినాదాలతో దద్దరిల్లినాయి.ఈ కార్యక్రమంలో.. కార్పొరేషన్ మేయర్స్, డిప్యూటీ మేయర్లు, మరియు కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం కొండపై అడవికి నిప్పు...
# ఎగిసిపడుతున్న మంటలు



ఉదయగిరి - వాసవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి దుర్గం కొండపై శనివారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి దుర్గం పల్లి పై భాగాన లొద్ది ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడడంతో దుర్గం వల్లివానులు భయాందోళనకు చెందారు ఈ ప్రాంతంలో జింకలు దుప్పులు కనితలు అడవి పందులు అధికంగా ఉంటాయి ఇవి రాకపోకలు సాగించే మార్గంలో వేటగాళ్లు మంట పెట్టి వేటకు పాల్పడి ఉంటారని కొందరు వాపోయారు

# పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగానికి ఏర్పాట్లు పూర్తి ఆర్వో




ఉదయగిరి వాసవ తెలంగాణ ప్రతినిధి : ఎన్నికల అధికారులు సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఈ నెల 5 6 7 తేదీలలో వినియోగించుకునేందుకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు నియోజకవర్గ పరిధిలో 23 36 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయన్నారు

# జి చెరువుపల్లి లో ఇంటింటి ప్రచారం మూలే సుబ్బారెడ్డి



ఉదయగిరి వాసవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పెద్దాయన మూలే సుబ్బారెడ్డి జిచెరువు పల్లి గ్రామంలో రాత్రి అయినా కూడా అలుపెరుగకుండా ప్రతి గడప కు తిరిగి ఎమ్మెల్యేగా మేకపాటి.రాజగోపాల్ రెడ్డి కి ఎంపీఅభ్యర్థి విజయసాయి రెడ్డి కి అదేవిదంగా మన రాష్ట్రం అభివృద్ధి చెందాలి అన్న మరియు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలి అంటే మన అందరం కలసి మళ్ళీ జగన్ అన్నని సీఎం గా చేసుకోవాలి అంటూ ప్రతి గడపకు తిరిగి ఏవిఎం బాక్సు లో మన ఫ్యాను గుర్తు చూపిస్తూ ప్రజలను ఆప్యాయతగా పలకరించడం జరిగింది. ఈ కార్యక్రమం మూలే వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమమునకు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాదరణ లేని నాయకులు పోయినా..ఉన్నా.. ఒరిగేదేమీ లేదు.ఆత్మకూరులో విక్రమ్ రెడ్డి బలంగా గెలవబోతున్నారు..



**ప్రజలు ఎటువంటి కన్ఫ్యూజన్ లేకుండా స్థిరత్వంగా ఉన్నారురాజకీయ విశ్లేషకుల మనసులోని భావాలు.**

ఆత్మకూరు (వాసవ తెలంగాణ ప్రతినిధి ):బలమైన ఓటు వైసీపీ పార్టీ వైపే ఉందా అంటే అవుననే సంకేతాలు చాలా గట్టిగానే వినపడుతున్నాయి.జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ప్రజల భావిస్తున్నారా అంటే అవుననే సంకేతాలు గట్టిగానే ఉన్నాయి. చేజర్ల మండలంలో గతంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినవారు వారి లబ్దికోసం ఈ ఐదు సంవత్సరాలు కాలక్షేపం చేసి వారి పబ్బం గడుపుకొని తిరిగి వైసిపి నుండి టిడిపిలోకి వెళ్లడం ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు.ఇదే ఇక్కడ రాజకీయ పరిణితి చెందిన విశ్లేషకులు అనే మాట.వచ్చిన వారే వెళ్లారు తప్ప ప్రజలు ఎక్కడ కూడా తెలుగుదేశం పార్టీలో వెళ్లిన దాఖలాలు చాలా తక్కువగానే ఉన్నట్లు వినపడుతున్నాయి.అయితే ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై అభిమానం ఒక్కసారిగా సార్వత్రిక ఎన్నికలలో బలంగా పని చేస్తాయని ఓటు మొత్తం జగన్మోహన్ రెడ్డి ఖాతాలోకి వెళ్ళనున్నట్లు విశ్వసనీయ సమాచారం.అలాగే ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి చాలా చాకచక్యంతో గతంలో ఆశపడి వైసిపిలోకి వచ్చిన వారు ముందుగానే వెళతారు అనే సంకేతాలు తెలుసుకున్న నేపథ్యంలో పొలిటికల్ గా చాలా జాగ్రత్తలు తీసుకున్న విషయం అచ్చోచ్చినట్టు కనపడుతుంది. అంటూ విశ్లేషకులు మనసులో మాట.రాజకీయ నాయకుడికి ఉన్న లక్షణం కూడా అదే విధంగా ఉండాలి అంటూ మేకపాటి విక్రమ్ రెడ్డిని పలువురు ప్రశంసిస్తున్నారు. అయితే ఇటీవల తెలుగుదేశం పార్టీలో భారీ ఎత్తున ప్రజలు వలసలు పోతున్నారని ఏవో రెండు ఫోటోలు పెట్టి ఆ పరిధిలో ఉన్న ఓటర్లు మొత్తం తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నారంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందంటున్నారు. రాజకీయ విశ్లేషకులు తిరిగి 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గం మేకపాటి విక్రమ్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిచే దిశగా అడుగులు వేస్తున్నారని చెప్పకనే చెప్పుకుంటూ గుసగుసలాడుతున్నారు. ప్రజాదరణ లేని నాయకులు వచ్చి వెళుతుంటారు తప్ప వారి వల్ల ఎటువంటి ఓటు బ్యాంకు ఏ పార్టీకి కూడా రాదనేది విశ్వసనీయ సమాచారం.వారు వారి వ్యక్తిగత స్వలాభం కోసం మాత్రమే అటు ఇటుగా మారుతుంటారని వారి వల్ల ఓట్లు మొత్తం గంప గుర్తుగా ఒకే పార్టీకి పడతాయనే ఆలోచన మానుకుంటే బాగుంటుందని విశ్లేషకుల అభిప్రాయం.

## ఉదయగిరిలో వాలంటీర్లు రాజీనామా



ఉదయగిరి వాసవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పరిధిలోని శకునాలపల్లి కృష్ణంపల్లి దాసరపల్లి ఉదయగిరి సచివాలయం బిట్ వన్ బిట్ టు పరిధిలో నీ వాలంటీర్లు రాజీనామా చేశారు ఈ మేరకు శనివారం ఎంపీడీవో ఈశ్వరమ్మకు రాజీనామా పత్రాలను అందజేశారు వాలంటీర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు జగన్కు మద్దతుగా ప్రచారం చేయడానికి రాజీనామా చేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం మైనారిటీలలో వీపీఆర్, నారాయణకు అపూర్వ ఆదరణ.....కేతంరెడ్డి దేవి.





నెల్లూరు (వాసవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 43వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి సతీమణి కేతంరెడ్డి దేవి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి దేవి మాట్లాడుతూ నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, ఎమ్మెల్యేగా నారాయణ గారు ఘన విజయం సాధించాలని ఇక్కడి కుండల దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందన్నారు. ముస్లిం మైనారిటీలలో కూటమికి విశేష ఆదరణ ఉందని, ఏ ఇంటికి వెళ్ళినా మైనారిటీ సోదరులందరూ అపూర్వంగా ఆదరిస్తున్నారని అన్నారు. వైసీపీ తాము గెలుస్తామన్న చోట కాకుండా, ఖచ్చితంగా ఓడిపోతామన్న నెల్లూరు సిటీలో ముస్లిం అభ్యర్థికి సీటు కేటాయించడం, తమను మోసం చేయడమే అని ముస్లిం సోదరులు గ్రహించారని అందుకే కూటమికి మద్దతు పలుకుతున్నారని అన్నారు. వీపీఆర్ గారిని, నారాయణ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించారని ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతసాగరం మండలంలో
# ఆనం ఎన్నికల ప్రచారం







ఆత్మకూరు (వాసవ తెలంగాణ ప్రతినిధి ):ఆత్మకూరు నియోకవర్గంలోని అనంతసాగరం మండలంలోని గోవిందంపల్లి, పాతలపల్లి, ముస్తాపురం, మంచాలపల్లి, వరికుంటపాడు, ఉప్పలపాడు గ్రామలలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు ఆత్మకూరు నియోజవర్గ టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి బీజేపీ నాయకులు కర్నాటి ఆంజనేయ రెడ్డి గారు, తాళ్లూరి గిరి నాయుడు కాటంరెడ్డి రవీంద్రా రెడ్డి మరియు ఇతర మండల పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజామోదంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ అంశాలతో పాటు అనేక అంశాలు మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా సాధికారత చేకూరే విధంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 ఏళ్ళ నుండి 59 ఏళ్ళ వయసు వరకు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయల ఆర్థిక సాయం, ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లు, పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని ఋణాలు, మహిళలకు స్వయం ఉపాధి కోసం 10 లక్షల వరకు సబ్సిడీ ఋణాలు ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ప్రజలందరూ నెల్లూరు ఎంపీగా వీపీఆర్ ని, ఎమ్మెల్యే గ ఆనం రామనారాయణ రెడ్డి నీ గొప్ప మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న కోసం మేము సిద్ధం జగనన్న కోసం మీరు సిద్దమా



జగనన్నతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం:-%జేజూ% కన్వీనర్ చిన్న

వాసవ తెలంగాణ ప్రతినిధి నూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం పంచాయతీలో మండల %జేజూ% కన్వీనర్ చిన్న అధ్యక్షతన, వైసీపీ నాయకులు గిరి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సుబ్రమణ్యం యాదవ్, సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2024 నవరత్నల మేనిఫెస్టోకి సంబంధించి పంచాయతీలో ప్రతి గడప గడపకు వెళ్లి ప్రచారం ప్రారంభించారుఈ సందర్భంగా %జేజూ% మండల కన్వీనర్ చిన్న మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ సారధి అభివృద్ధి ప్రదాత పేదల అభ్యున్నతికి పాటువడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని మరొక్కసారి ముఖ్యమంత్రి చేసుకునే ఉద్దేశంతో ప్రజలందరూ సంసిద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుంది అన్నారుఈరోజు బత్తలవల్లం పంచాయతీలో నవరత్నాల మేనిఫెస్టో తీసుకొని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రచారం ప్రారంభించారు, గతంలో జగన్మోహన్ రెడ్డి గారు మేనిఫెస్టోలో ఏమేమి పొందుపరిచారు ఇప్పుడు మేనిఫెస్టోలో ఏమేమి పొందుపరిచారు అన్న విధివిధానాల్ని ప్రజలకు వివరించారు..మేనిఫెస్టో అంటే చిత్తు కాగితంలా కాకుండా మేనిఫెస్టో అంటే జగన్ జగన్మోహన్ రెడ్డి మనకు ఇచ్చే ప్రామిసరి నోటులాగా పేదవాడికి అండగా ఉండే ఒక భరోసా అని తెలియజేశారు2024 మేనిఫెస్టో విద్య,వైద్యం సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధి చెందడానికి సకల సౌకర్యాలని సమకూర్చాలన్న ఉద్దేశంతో మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందని అన్నారు తెలుగుదేశం పార్టీ లాగా మేనిఫెస్టోలో అలువుగాని హామీలను ఇచ్చి అవి అమ్ములు పరచకుండా పేదవాడిని మోసం చేసే కార్యక్రమం చేస్తున్నారని ఆరోపించారుమన ప్రభుత్వంలో మంచి జరుగుంటేనే మీ బిడ్డకు ఓటెయ్యండి వెన్నంటే నడవండి అని అడిగిన ఏకైక వ్యక్తి దేశంలో ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి గారిని గుర్తు చేశారుమేనిఫెస్టో అధికారం కోసం కాదు రాష్ట్ర అభివృద్ధి కోసం అని రాష్ట్ర భవిష్యత్తు మార్చాలంటే అది ఒక జగన్మోహన్ రెడ్డి గారితోనే సాధ్యమవుతుందని అన్నారుబత్తలవల్లం పంచాయతీలో ప్రతి గడపగడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లు ప్రతి ఇంటికి అంటిస్తూ జగన్మోహన్ రెడ్డి గారు నవరత్నాల మేనిఫెస్టోని ప్రతి పేదవాడికి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై ముద్రించి జగన్మోహన్ రెడ్డి గారికి భారీ మెజార్టీతో విజయం చేకూర్చి మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన తెలియజేశారుఈ కార్యక్రమంలో బత్తలవల్లం పంచాయతీ వైసీపీ నాయకులు, వైసీపీ కార్యకర్తలు,ధనంజయ్, గజా,చల్లబాబు, మరియు గ్రాస్తులు పాల్గొన్నారు

# ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా ఆత్మకూరు మండలంలో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. శనివారం మండలంలోని నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొని ఎంపీ అభ్యర్థి వెంకటరామరెడ్డిని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేయడం చాలా తప్పు అని ఆమె కొనియాడారు ఎందుకంటే 6 గ్యారంటీలు ఇచ్చి ఒక గ్యారెంటీన్ కూడా అమలు చేయడంలో విఫలమైందని చెప్పారు ఈ అబద్ధాల కోరు కాంగ్రెస్కు ఓటు వేయడం చాలా తప్పు అని ఆమె తెలిపారు. టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆమె మండలంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి గీత అన్నాలను కలిసిన నిర్మల జగ్గారెడ్డి నీలం మధు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి భీమాణిక్యం : కల్లుగీత కార్మికుల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, లను మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు డిసిసి అధ్యక్షులు నిర్మాణ జగ్గారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలలో మద్దతు ఇవ్వాలని కోరారని దీంతో స్పందించిన కల్లుగీత కార్మిక సంఘం నేతలు తమ సంపూర్ణ మద్దతు తమకే ఉంటుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో నీలం మదుకు మద్దతుగా ఉ ంటామని కల్లుగీత కార్మిక సంఘం నేతలు రమేష్ గౌడ్ లను మెదక్ ఎంపీపీ నీలం మధు కొనియాడారు. అలాంటప్పుడు కల్లుగీత కార్మిక సంఘం అందరం కలిసి ఒకే పార్టీ మీద నిలబడి నీలమదుకు మద్దతు తెలుపుతామని ఆశన్న గౌడ్ తెలిపారు.

# ఎంపీ గా నీలం మధుని గెలిపిద్దాం సీపీఎం



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //కేంద్రంలోని మతోన్మాద బిజెపిని ఓడించి, లౌకిక శక్తుల ఐక్యతను చాటుతూ ఏర్పాటైన ఇండియా కూటమి మెదక్ నియోజకవర్గ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను సీపీఎం నాయకులు కోరారు. శనివారం సంగారెడ్డి లోని ఉ మ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం పి ఎస్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంకు మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు బయలుదేరు వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీజేపీ పాలన లో దేశం,వంద సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని,పాలన చేతకాక ప్రభుత్వరంగ సంస్థలను చౌకగా కార్పొరేట్ సంస్థలకు దారా దత్తం చేసిందని, అంబానీ ఆదానీలను అపర కుబేరులుగా మార్చి వారికి ఊడిగం చేయడానికి కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. లౌకికదేశంలో మత రాజకీయాలు చేస్తూ, మతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చులు పెడుతుందని, దేవుని పేరు చెప్పి ఓట్లను అడుక్కోవడం తప్ప దేశ ప్రజలకు చేసింది ఏందో చెప్పాలని ప్రశ్నంచారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ప్రభుత్వ నిఘా సంస్థలను గుప్పెట్లో పెట్టుకొని దేశంలోనే ప్రతిపక్ష పార్టీలపై, ప్రభుత్వాలపై ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఎంతటి అవినీతిపరులైనా బిజెపి కండువా కప్పుకుంటే పునీతులైపోతున్నారని, 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో మారిన ప్రభుత్వాలు చేసిన అప్పులకంటే 10సంవత్సరాల బీజేపీ ప్రభుత్వం చేసిన అప్పు 3రేట్లు అధికమని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి మనువాద రాజ్యాంగ నిర్మాణం చేయడానికి కుట్రలు చేస్తుందని, బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేస్తామని బిజెపి బహిరంగంగా పలుకుతుందని ఇటువంటి మతోన్మాద శక్తులను, తరిమికొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, లౌకిక శక్తుల ఐక్యతకు దేశవ్యాప్తంగా ఏర్పడిన రాజకీయ పార్టీల ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, దేశవ్యాప్తంగా పిలుపునిచ్చాయని, కూటమిలో భాగంగా జిల్లాలో కమ్యూనిస్టులు బలపరిచిన మెదక్ పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకి సిపిఎం జిల్లా కమిటీ మద్దతు తెలియజేస్తుందని, లౌకిక శక్తులు, మేధావులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు మతతత్వ బిజెపి పార్టీ, ఆ పార్టీని అంటిపెట్టుకొని ఆటాడుతున్న బీఆర్ఎస్ లను ఓడించాలన్నారు. నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. నీలం మధు గెలుపును ఆకాంక్షిస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తామని, పార్టీ శాఖలను, శ్రేణులను, కమ్యూనిస్టు సానుభూతిపరులను కలిసి కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని, ప్రజలను చైతన్య పరచడంలో పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు స్వతంత్రంగా నైనా ప్రజల్లో కి వెళ్లి బిజెపి దాని అనుబంధ పార్టీల వైఫల్యాలను వివరిస్తూ నీలం మధు గెలుపుకు పాటుపడతామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, బస్వరాజు, మహేందర్ రెడ్డి, దాసు, గౌరయ్యా, గీత, సంతోష్, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఇంటింటి ప్రచారంలో రఘునందన్ రావుకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



నత్తి మల్లేష్ , చంద్రశేఖర్ ముదిరాజ్.

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ దళిత గిరిజనుల రిజర్వేషన్లను ముట్టుకునే శక్తి భారత రాజ్యాంగం ఎవరికి ఇవ్వలేదని మెదక్ భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ అన్నారు మనోహరాబాద్ మండలంలోని కల్లకల్, కూచారం, మనోహరాబాద్ గ్రామాలలో లలో రోడ్ షో నిర్వహించిన సందర్భంగా మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు మాట్లాడతూ భారత రాజ్యాంగం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఏర్పాటయ్యాయని మళ్లీ జనాభా ప్రాతిపదికన కుల గణన జరిగితే దళిత గిరిజనులకు రిజర్వేషన్లు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు దళిత గిరిజన రిజర్వేషన్లను ముట్టుకునే శక్తి రాజ్యాంగం ఏ ఒక్కరికి ఇవ్వలేదని మోడీ రేవంత్ అంబేద్కర్ లాంటి వారు ఏమి చేయలేరని అన్నారు మోడీ రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రజలు తప్పుదోవ పట్టిస్తూ బట్ట కాల్చి మీద వే అలాంటి వారికి ప్రజలు గుణపాఠం చెబుతారని మోడీ చేసిన అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు మూడేళ్లుగా ప్రతి ఒక్కరికి ఆరు కిలోల ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నారని మరో ఐదేళ్లు కూడా ఇవ్వనున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వ పథకం నేరుగా ప్రజలకు అందేటట్లు ఏర్పాటు చేశారని అన్నారు ఉపాధి హామీ పథకము హరితహారం సిమెంట్ రోడ్లు, ఫంక్షన్ హాల్ భవనాలు పాఠశాలలు వీటన్నిటికీ కేంద్ర నిధుల లతో అయ్యాయని తెలిపారు ఈ ప్రాంత ప్రజలను కన్నెత్తి కూడా చూడలేదని ఐదు లక్షలకు ఎకరా భూములు కొని కంపెనీలకు ధారాధాతత్వం చేశారని కనీసం కంపెనీలలో సెక్యూరిటీ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు భూమిని ఇచ్చిన కంపెనీలు కోట్లాది రూపాయలు సంపాదిస్తుండగా కనీసం వీరికి ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు మూడు వేలకు లభించే యూరియా బస్తాలు కేవలం 350 రూపాయలకే ఇస్తున్నారని ఇలా ప్రతి పథకంలోని కేంద్ర నిధులు ఉన్నాయని తెలిపారు బోయిన్ పల్లి నుండి కళ్లకల్ వరకు ట్రాఫిక్ ఇబ్బందులు ప్రమాదాలు జరుగుతున్నాయని ఉద్దేశంతో వెయ్యి కోట్లతో ఆరు లైన్ ల లోడ్ కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు రహదారిపై ప్రమాదాలు తగ్గించడానికి ఆర్ఓడి ఆర్ యు బి ఫ్లైఓవర్లను అవసరమండచోట్ల నిర్మిస్తున్నామని అన్నారు కేంద్రం మూడు లక్షల ఇల్లు మంజూరు చేసిన ఒక్క ఇల్లు కూడా ప్రజలకు ఇవ్వలేదని విమర్శించారు బిజెపి అభ్యర్థిగా తనను గెలిపించాలని మీ సేవకుడిగా ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉండి కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని కేంద్ర పథకాలు మీకు అందేలా చూస్తానని అన్నారు కరోనా కష్టకాలంలో ధనవంతులు లక్ష రూపాయలు పెట్టి కొన్న ఇంజక్షన్లు పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో ఉచితంగా రెండు ఇంజక్షన్ ఇచ్చారని అన్నారు భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ దేశాలలో చాటిచెప్పిన మహనీయుడు మోడీ అని మరోసారి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ , భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ , నరేంద్ర చారి, బుల్లెట్ రాజు ,జానకిరామ్ గౌడ్, అజయ్ , ఐలయ్య యాదవ్, ఆంజనేయులు యాదవ్,వెంకటేష్, బిజెపి బీజేవైఎం శక్తి కేంద్రం మండల పార్టీ గ్రామ పార్టీ వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# జిల్లా పోలీసు కార్యాలయాన్ని పరిశీలించిన అబ్జర్వర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని పోలీసు అబ్జర్వర్ రామేశ్వర్ సింగ్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పార్లమెంట్ ఎన్నికల కోసం చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ రూపేష్ ను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు మే 13న పోలింగ్ రోజు అన్ని కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు పోలింగ్ శాతం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు.

# నేడు హరీష్ రావు రోడ్ షో విజయవంతం చేయాలి




**దొంగ హామీల కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలి.**

**మాజీ ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి.**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మాయ మాటలు చెప్పి దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎంపీ ఎలక్షన్ లో ప్రజలే కర్రు కాల్చి వాత పెడుతారు అని మాజీ ఎఫ్డీసీ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.తూప్రాన్ లో మీడియా సమావేశం లో మాట్లాడిన ఆయన ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి దొంగ మాటలు హామీలు ఇస్తున్న ఈ బూతుల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.ఎంపి ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకుండ ప్రజలే ఎదురు తిరుగుతారు అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ స్వీకరించకుండ దొంగల దేవుడ్ల పై ఓట్లేసి పబ్బం గడుపుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గు పడాలి అన్నారు.తూప్రాన్ అభివృధి కి అప్పటి మంత్రి 25 కోట్లు ఇస్తే అవి కూడా కాపాడుకునే తెలివిలేని కాంగ్రెస్ నాయకులు ఉండటం సిగ్గు చేటు అన్నారు.ఈ సమావేశం లో గజ్వేల్ ఇన్చార్జి వేలేటి రాధాకృష్ణ, మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సతీష్ చారి,సత్యనారాయణ గౌడ్,శేఖర్ గౌడ్,రవీందర్ గౌడ్ పురం రవి, నాగభూషణం,వెంకటేశ్ గౌడ్, క్రిష్ణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మెదక్ టిఆర్ఎస్ గవర్నమెంట్ అభ్యర్థికి మద్దతుగా సంగారెడ్డి పట్టణంలో ఆ పార్టీ నాయకులు ఇంతేట ప్రచారాన్ని శనివారం నిర్వహించారు టిఆర్ఎస్ అభ్యర్థిగా ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ప్రజలను కోరారు. కాంగ్రెస్కు ఓటు వేస్తే ఏమి లాభం లేదని ఆరు గ్యారంటీలో అని చెప్పి ఒక గ్యారెంటీని కూడా అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని వారు ప్రశ్నించారు. తప్పుడు ప్రచారాలతో గజకెక్కిన కాంగ్రెస్ తప్పుడు హామీలను తప్పుడు ప్రచారాలను సాగనివ్వకుండా చూడాలని విఆర్ఎస్ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు నర్సింలు మధు పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికల మాస్ పోలింగ్



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల మాకు పోలింగ్ జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు ప్రాంతీయ సమక్షంలో శనివారం సంగారెడ్డి లో నిర్వహించారు ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా ఓటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో మాకు పోలింగ్ లేదా విధిగా జరగాలని ఆమె సూచించారు పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు భార్య కష్టపడాలని ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాధురి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న : సుజీత్ రెడ్డి



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పేద ప్రజలకు సేవ చేయడానికి నిరుద్యోగ యువత శిక్షణ ఉద్యోగం కల్పించడానికి కలెక్టర్ పదవిని వదులుకొని మెదక్ ఎంపీ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని మా బాబాయ్ వెంకట్రాంరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని సుజిత్ రెడ్డి తెలిపారు మనోహరాబాద్ మండల కేంద్రంలో చెరువులో ఉపాధి హామీ కూలీలను పలకరించి వారితో కాసేపు మాట్లాడి బాబాయ్ నీ గెలిపించాలని అభ్యర్థించారు బాబాయ్ ని గెలిపిస్తే ప్రతి మండలానికి ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి ఉచితంగా పెండ్లిలకు ఇస్తామని నిరుద్యోగ యువతకు వెంకట్రాంరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉ చిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు ఇప్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని మీ బిడ్డల భవిష్యత్తును అండగా బాబాయ్ ఉంటారని అన్నారు ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీ లు కేసీఆర్ ప్రభుత్వం హాయంలో మట్టి తవ్వకాడానికి పారలు గడ్డపారలు గంపలు ఇచ్చారని ఈ ప్రభుత్వం ఇంతవరకు ఏమీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు పనులు చేసే వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే వారు ఇప్పుడు ఎలాంటి సౌకర్యం లేదని తాగునీరు కూడా ఏర్పాటు చేయడం లేదని డబ్బులు సరిగా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బాబాయ్ ని గెలిపించాలన ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ జిల్లా నాయకులు శేఖర్ గౌడ్, పురం రవి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్, వెంకట్ గౌడ్, బిక్షపతి, నాగభూషణం, ఆంజనేయులు, నూకల వెంకటేష్ యాదవ్ , వివిధ గ్రామాల నాయకులు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు

Publisher,Owner by:CHINTHALA RAMAKRISHNA,H.No.9-17/2A Mandal,: GUMMADIDLA Dist:SANGAREDDY,T.State 502313.
Editor:CHINTHALA RAMAKRISHNA,Printer :MALLIKARJUNANAGAR.D.No.465/1Mandal,:GUMMADIDLA Dist: SANGAREDDY, TS,.RNI NO:TELTEL/2022/81794.Phone :8499902850